జాతీయ వార్తను ఈ-పేపర్‌లోనూ, డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రికలో ప్రచురిస్తాం. మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

గురువారం | 2-4-2026 | శ్రీకాకుళం | సంపుటి: 3 సంచిక: 632 పేజీలు: 4 వెల : రూ.7




# హాస్టల్స్ మూత

* మధ్యాహ్న భోజనం లేక విద్యార్థుల అపసోపాలు
* కళాశాలలు ప్రారంభమైనా.. హాస్టల్స్ తెరుచుకోని వైనం
* అధికారుల ఆదేశాలు బేఖాతర్
* ఇబ్బందులు పడుతున్న కళాశాల విద్యార్థులు

**శ్రీకాకుళం, ఏప్రిల్ 1 (వార్త):** ఏప్రిల్1 నుంచి ఇంటర్మీడియట్ తరగతులు ప్రారంభమయ్యాయి. ఉదయం ఎనిమిది నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకూ తరగతులు నిర్వహిస్తున్నారు. తరగతులు పూర్తయిన తర్వాత కళాశాల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెట్టి పంపించాలని బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషనల్ డైరెక్టర్ పి.రంజిత్ భాషా సంబంధిత శాఖ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. వేసవి సెలవులు ఈనెల 24 నుంచి మే 31 వరకు ఇస్తారు. అంతవరకూ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం అమలవుతుందని తెలిపారు. అయితే కళాశాలలు ప్రారంభం కావడంతో ఫస్టియర్ పరీక్షలు రాసిన విద్యార్థులు సెకండియర్ తరగతులు ప్రారంభం కావడంతో సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులు తమతమ హాస్టల్స్‌కు వచ్చారు. అయితే విద్యార్థులు ఇంకా రాలేదన్న నెపంతో చాలా హాస్టల్స్ తెరుచుకోలేదు. విద్యార్థులు పూర్తిస్థాయిలో వచ్చిన తర్వాత భోజనాలు పెడతామని హాస్టల్ సిబ్బంది, అధికారులు చెప్పడంతో కొందరు విద్యార్థులు ఉసూర మంటూ వెనుదిరిగారు. ఏప్రిల్1 నుంచి జూనియర్ కళాశాలలు తెరుచుకుంటాయని సంబంధిత అధికారులు ముందుగానే ఆదేశాలు జారీచేసినప్పటికీ కొన్ని ప్రభుత్వ హాస్టల్స్ తెరవకపోవడం పట్ల విమర్శలు వ్యక్తమవుతున్నాయి. హాస్టల్స్ ఎప్పుడు తెరుస్తారో కూడా స్పష్టమైన సమాచారం ఇవ్వకపోవడంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. ప్రతిరోజూ ఇంటికి వెళ్లి రావాలంటే బస్సు టిక్కెట్లు ఎక్కువవుతున్నాయని వాపోతున్నారు. కనీసం హాస్టల్స్‌కు వచ్చే వారికైనా రాత్రిపూట భోజనాలు పెట్టేలా చూడాలని విద్యార్థులు కోరుతున్నారు. అయితే సంబంధిత శాఖ అధికారుల దృష్టికి తీసుకువెళతామని హాస్టల్స్ అధికారులు చెబుతున్నారు. ఇకనైనా జిల్లా కలెక్టర్ స్పందించి హాస్టల్స్ తెరిపించేలా చూడాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

## ఇలా రోజూ పెడితే..
# ఎంత బాగున్నో!

* కొరపాం పాఠశాలను పరిశీలించిన ఎమ్మెల్యే కూన రవికుమార్
* విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం * మెనూ అమలుపై ఆరా

**ఆమదాలవలస, ఏప్రిల్ 1 (వార్త):** ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ బుధవారం కొరపాం పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో, అంగన్వాడీలో అమలు అవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యత, శుభ్రత, మెనూ వంటి అంశాలను అధికారులు, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో స్నేహపూర్వకంగా మాట్లాడి వారి అభిప్రాయాలను కూడా తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ప్రభుత్వ పథకాల అమలు పట్ల ఎటువంటి నిర్లక్ష్యం సహించబోమని, విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించడం అత్యంత ముఖ్యమని ఎమ్మెల్యే తెలిపారు. పిల్లల ఆరోగ్యం, విద్యపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని పేర్కొన్నారు. కాగా, ఎమ్మెల్యే వస్తున్నారని, పిల్లలతో కలిసి సహపంక్తి భోజనం చేస్తారని తెలుసుకున్న సంబంధిత అధికారులు మధ్యాహ్న భోజనాన్ని చక్కగా నాణ్యతతో వండిపెట్టారు. దీంతో పలువురు విద్యార్థులు మాత్రం.. ప్రతిరోజూ ఇలా వండి పెడితే ఎంత బాగున్నో అని అనుకోవడం కనిపించింది. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు తమ్మినేని సుజాత, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని శేఖర్, టీడీపీ మండల అధ్యక్షుడు నూక రాజు, జిల్లా టీడీపీ కార్యాలయం సెక్రెటరీ వందాన ఉదయ్ కుమార్, అన్నేపు భాస్కర్ రావు, సర్పంచ్ సత్యరాజు పాల్గొన్నారు.





# గురుకులం విద్యార్థిని మృతి

* భవనం మూడో అంతస్థు నుంచి కిందపడిన పూజిత * ఘటనాస్థలిలోనే మృతి
* కన్నీరుమున్నీరవుతున్న తల్లిదండ్రులు

**పాతపట్నం, ఏప్రిల్1 (వార్త):** పాతపట్నం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులంలో ఓ విద్యార్థిని చింతాడ పూజిత (12) మృతి చెందింది. బుధవారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో భోజనాలకు మెట్లపై నుంచి కిందకు వస్తుండగా మూడో అంతస్థుల నుంచి జారిపడింది. మెడకు, కాళ్లకు తీవ్ర గాయాలపాలైంది. పాఠశాల సిబ్బంది పాతపట్నం సామాజిక ఆసుపత్రికి తరలించారు. వైద్యుల పరీక్షించి ఆమె మృతి చెందినట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న విద్యార్థిని తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు ఆసుపత్రికి చేరారు. కుమార్తె మృతదేహాన్ని చూసి బోరున విలపించారు. పాతపట్నం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కంబకాయలో విషాదం

* ఇద్దరు చిన్నారులతో రైలు కిందకు తోసేసిన కన్న తల్లి * ఆపై ఆత్మహత్య
* గాయాలతో తప్పించుకున్న చిన్నారులు



**నరసన్నపేట, ఏప్రిల్1 (వార్త):** నరసన్నపేట మండలం కంబకాయ గ్రామంలో హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. కుటుంబ కలహాల కారణంగా ఓ వివాహిత తన ఇద్దరు చిన్నారులను రైలుకిందకు తోసేసింది. ఆపై తాను ఆత్మహత్య చేసు కుంది. అదృష్టవశాత్తూ పిల్లలు ప్రాణాపాయం నుంచి బయటపడినప్పటికీ గాయాలపాలయ్యారు. వివరాల్లోకి వెళితే.. కంబకాయకు చెందిన కొత్తపల్లి జ్యోతి (33) శ్రీకాకుళంకు చెందిన వెంకటరమణతో వివాహం చేసుకుని ఇద్దరు పిల్లలతో జీవిస్తోంది. మంగళవారం సాయంత్రం భర్త మద్యం సేవించి రావడంతో దంపతుల మధ్య గొడవ జరిగినట్లు సమాచారం. ఈ ఘటనతో మనస్తాపానికి గురైన జ్యోతి, క్షణికావేశంలో తన ఇద్దరు పిల్లలను తీసుకుని స్వగ్రామానికి వెళ్లింది. అక్కడ రైల్వే ట్రాక్ వద్దకు వెళ్లి చిన్నారులను రైలుకిందకు తోసి, అనంతరం తాను కూడా రైలుకింద పడి ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ప్రమాదంలో చిన్నారులకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే వారిని ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# దేవుని భూమి స్వాహా

* అన్యాక్రాంతం అవుతున్న పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ భూములు * ఆలయ కమిటీ ఫిర్యాదుతో వెలుగులోకి

**పలాస, ఏప్రిల్1 (వార్త):** పలాస సూదికొండ పరిధిలోని పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆలయానికి చెందిన భూమి ఆక్రమణకు గురవుతోంది. 1994 సంవత్సరంలో అప్పటి తాసిల్దార్ ఇచ్చిన సర్వే నెంబరు 49 లోగల సుమారు 55 సెంట్ల భూమి ఈ ఆలయానికి ఉంది. ఇందులో కొంత భాగం ఆక్రమణకు గురైంది. ప్రస్తుతం ఆలయ ప్రాంగణంలోనే కొందరు నివాసం ఏర్పరుచుకుని క్రమేణా ఆక్రమించేస్తున్నారు. ఇదే విషయంపై ఆలయ కమిటీ సభ్యులు అధికారులని కలిసి ఆలయ భూమి ఆక్రమణ కాకుండా చూడాలని కోరారు. నకిలీ పత్రాలతో ఆక్రమణలు జరుగుతున్నాయని కమిటీ సభ్యులు చెబుతున్నారు. అధికారులు స్పందించి ఆలయ భూములను పరిరక్షణ చర్యలు చేపట్టాలని వారంతా కోరుతున్నారు.



# చేనేత కార్మికులను ఆదుకుంటాం

* విద్యుత్ ఖర్చు భారం తగ్గించేందుకే ఉచిత విద్యుత్ పథకం
* రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు
* మంత్రికి చేనేత కార్మిక సంఘాల సన్మానం



**కోటబొమ్మాళి/సంతబొమ్మాళి, ఏప్రిల్ 1 (వార్త):** చేనేత కార్మికులపై విద్యుత్ ఖర్చు భారాన్ని తగ్గించడమే లక్ష్యంగా మగ్గం నేతన్నలకు నెలకు 200 యూనిట్ల వరకు, మరమగ్గం(పవర్ లూమ్) నేతన్నలకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు అందించే పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. బుధవారం కోటబొమ్మాళి హడ్కో కాలనీలో ప్రజా సేవలో భాగంగా ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛను పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. మంత్రి, జిల్లా కలెక్టర్ స్వప్నికల్ దినకర్ పుండ్కర్‌తో కలసి గడపగడపకు వెళ్లి సామాజిక పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి సామాజిక పింఛన్లు పారదర్శకంగా అందే విధంగా ప్రజాభిప్రాయ సేకరణ ద్వారా క్షేత్రస్థాయిలో వాస్తవాలను రాష్ట్ర ముఖ్యమంత్రి సహకరిస్తున్నారన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ పథకాలు విజయవంతంగా అమలు చేసి ప్రజల నుండి సూపర్ హిట్ సంతృప్తి స్థాయి వచ్చిందన్నారు. రానున్న రోజుల్లో గ్రామాలలో మట్టి రోడ్లు లేని సిమెంటు రోడ్లు నిర్మించాలన్న తపనతో అభివృద్ధి దిశగా కృషి చేస్తున్నామన్నారు. కొత్తపేట అభివృద్ధి మాదిరిగా కోటబొమ్మాళిలో కోటి రూపాయల వ్యయంతో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం, 60 లక్ష రూపాయలతో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం బ్యాంకు నిర్మాణం చేపడుతున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో ఒకే ఒక డిగ్రీ కళాశాల కోటబొమ్మాళిలో మంజూరు చేసి కోటబొమ్మాళి గౌరవాన్ని పెంపొందించామన్నారు. కోటబొమ్మాళి, టెక్కలి, సంతబొమ్మాళి మండలం లక్ష్మీపురం వద్ద నిరుపేదలకు పంపిణీ చేసేందుకు 95 శాతం నిర్మాణం చేపట్టిన హుద్‌హుద్ ఇళ్లను గత ప్రభుత్వం పట్టించుకోలేదని, తిరిగి తమ ప్రభుత్వం రూ.8 కోట్లను మంజూరు చేసి టెండర్లను పూర్తి చేసినట్లు తెలిపారు. ఆరు మాసాల్లో ఇళ్లను పూర్తిచేసి అర్హత కలిగిన నిరుపేదలకు కేటాయిస్తామని స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నియోజవర్గ ప్రజల దాహార్తిని తీర్చేందుకు రాష్ట్రంలో మూడు ప్రాజెక్టులు మంజూరు కాగా నియోజవర్గానికి రూ.620 కోట్లు మంజూరు చేసి రెండు సంవత్సరాలలో ప్రతి ఇంటికి శుద్ధ జలాలు అందించే బృహత్కర కార్యక్రమం చేపడతున్నామని అన్నారు. మూలపేట పోర్టుకు భూములతో పాటు ఆ ప్రాంత మౌలిక వసతులు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న ఉప్పు భూములు అవసరాన్ని గుర్తించి రాష్ట్ర ముఖ్యమంత్రి, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కృషితో ఇటీవల 380 ఎకరాల భూమిని కేంద్ర ప్రభుత్వం కేటాయించినట్లు వివరించారు. పోర్టుకు నాలుగు లైన్ల రహదారి, రైల్వే మార్గం నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలిపారు. మూలపేట, విష్ణు చక్రం గ్రామ ప్రజలకు పునరావాసం కింద నౌపడ వద్ద నిర్మించిన కాలనీ లో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించి ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఆర్డీవో ఎం కృష్ణమూర్తి, మాజీ పి ఏ సి ఎస్ అధ్యక్షులు కింజరాపు హరిప్రసాద్, కళింగ వైశ్య కార్పొరేషన్ అధ్యక్షులు బోయిన గోవిందరాజులు, కోటబొమ్మాళి పీ ఏ సి ఎస్ అధ్యక్షులు వెలమల విజయ లక్ష్మీ, ఎంపిడిఓ ఫణీంద్ర కుమార్, తదితరులు, పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ

**ఇచ్ఛాపురం, ఏప్రిల్ 1(వార్త):** బెల్లుపడ కాలనీ -3, స్వర్ణవార్డు పరిధిలో గల 14వా వార్డ్‌లో ఇటీవల అనారో గ్యంతో మరణించిన డోలుపద్ర పురుషోత్తం అనే పెన్షనర్ భార్య అయిన డోలుపద్ర లక్ష్మీ కి స్పౌజ్ (విడో) కొత్త పెన్షన్ రూ. 4000మంజూరయ్యింది ఈ కొత్త పెన్షన్ ను మున్సిపల్ కమిషనర్ నల్లి రమేష్ 14వ వార్డ్ టీడీపీ ఇన్ చార్జి నందిక జానీ, టీడీపీ యూత్ కార్యకర్త అసి ధర్మ రాజు ఆమెకు అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పెన్షన్ల పర్యవేక్షణ అధికారి, జూనియర్ అసిస్టెంట్ తిప్పన లక్ష్మణ్‌రావు, స్వర్ణ వార్డు సిబ్బంది వెల్ఫేర్ సెక్రటరీ హుస్సేన్ అడ్మిన్ సెక్రటరీ జీనత్ షేక్, శానిటేషన్ సెక్రటరీ కల్యాణి పాల్గొన్నారు. 15వ వార్డులో నందిగామ సరస్వతి, నందిగామ కోటి పింఛన్లు పంపిణీలో పాల్గొన్నారు. కేశుపురం నీలాపుపుట్టుగలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో ఇచ్ఛాపురం మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి దక్కత కామేశ్వరరావు పాల్గొన్నారు.



## జ్ఞానభారతిలో నూతన విద్యా సంవత్సరం ఆరంభం



**ఇచ్ఛాపురం, ఏప్రిల్ 1(వార్త):** జ్ఞానభారతి పాఠశాలలో 2026-27 విద్యా సంవత్సరం బుధవారం నుంచి ప్రారంభమైంది. నూతన విద్యా సంవత్సరం ప్రారంభం సందర్భంగా పాఠశాల 2,3 ప్రవేశ ద్వారాల వద్ద ఆ పాఠశాల కార్యదర్శి, సీఈవో జోహార్ ఖాన్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు ఉపాధ్యాయులు .. విద్యార్థులను అక్షింతలతో దీవిస్తూ, మిఠాయిలను, చాక్లెట్లను పంపిణీ చేసి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా పూలతో ప్రత్యేక తోరణాలను, బెలూన్లతో ప్రత్యేక ఆకర్షణీయమైన ద్వారాలను ఏర్పాటు చేశారు. పాఠశాల నూతన విద్యాసంవత్సరాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించి, విద్యార్థులకు ఆనందకరమైన రీతిలో స్వాగతం పలకడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ వజ్రపు రమణమూర్తి, ప్రిన్సిపాల్ ఐబి పండా, ప్రధానోపాధ్యాయురాలు రషీదా సుల్తానా, మేనేజర్ ప్రమోద్ కుమార్,అదనపు పరిపాలన అధికారిని సయ్యదా సుల్తానా, ట్రాన్స్‌పోర్ట్ మేనేజర్ సలీంఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## సింహాచలంలో కోలాటం ప్రదర్శన



**ఇచ్ఛాపురం, ఏప్రిల్ 1(వార్త):** టి.బరంపురం గ్రామ నివాసి ప్రముఖ జానపద గురువు తిప్పన ధనుంజయ రెడ్డి ఆధ్వర్యంలో మహా పుణ్యక్షేత్రం సింహాసల దేవస్థానంలో జరుగుతున్న కళ్యాణ వైభోగం కార్యక్రమంలో జానపద గురువు తిప్పన ధనుంజయ రెడ్డి శిష్య బృందాలు అసిరమ్మ తల్లి కోలాట బృందం హరిపురం, కళ్యాణ వెంకటేశ్వర జానపద కోలాట బృందం బొడ్డకాలి, దుర్గా పాండురంగ స్వామి జానపద కోలాట బృందం గుడ్డి భద్ర, సంతోషిమాత జానపద కోలాట బృందం బి తోటూరు సైదాల పుట్టుగా, కాళీమాత జానపద కోలాట బృందం నీలపుపుట్టుగా, పెద్దమ్మ తల్లి జానపద కోలాట బృందం అయ్యవారిపేట, కాశీ విశ్వనాథ జానపద కోలాట బృందం ఆర్ బెలగం, పోలమ్మ తల్లి జానపద కోలాటం బృందం ఆర్ బెలగం కాలనీ, పోలమ్మ తల్లి జానపద కోలాట బృందం జాడపూడి ఆర్ఎస్ తదితర బృందాలచే సుమారు 300 మంది కోలాట సభ్యులచే అద్భుతమైన ప్రదర్శనకు శ్రీకారం చుట్టారు. ఈ అవకాశాన్నిచ్చిన సింహాచల క్షేత్ర కార్యనిర్వహణ వారికి మహతి సాంస్కృతిక కళాసేవా సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి జానపద గురువు తిప్పన ధనుంజయ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## మందసలో ఐటీడీఏ ఏర్పాటుకు చర్చలు



**మందస, ఏప్రిల్ 1(వార్త):** మందస కేంద్రంగా ఐటీడీఏ కార్యాలయం ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం మరియు గిరిజన శక్తి సంక్షేమ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మందస మండలంలోని ఆంధ్రా-ఒడిశా సరిహద్దులోని మాణిక్యపురం గ్రామంలో గిరిజనులతో చర్చలు జరిపారు. ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం, గిరిజన శక్తి సంక్షేమ సంఘాల నాయకులు కోనేరు రమేష్, సవర నర్సింగరావులు అక్కడి గిరిజన రైతులు సమక్షాన చర్చలు జరిపారు. శ్రీకాకుళం జిల్లా విభజన అనంతరం నేటి వరకు జిల్లాకు ఐటీడీఏ కార్యాలయం లేకపోవడం శోచనీయమన్నారు. మందస, పలాస, కంచిలి, ఇచ్ఛాపురం మండలాల్లో అధిక శాతం గిరిజన జనాభా ఉందని, ఆర్థికంగా, విద్య, వైద్యపరంగా వెనుకబడి ఉండడంలో మందస కేంద్రంగా ఐటీడీఏ కార్యాలయం నిర్మించాలన్నారు. ఈ మండలాల గిరిజనులు కూడా బలంగా కోరుకొంటున్నారన్నారు. ఇప్పటివరకు డెవలప్ మెంట్ లేకపోవడంతో ఐటీడీఏ ఏర్పాటు చేస్తే అభివృద్ధి జరుగుతుందన్నారు.

## అపర భగీరధుడు కొరికాన "శంకరుడు"

### -పది లక్షలతో బోరు తవ్వించి మూడు ట్యాంక్లు నిర్మాణం

**పలాస, ఏప్రిల్ 1(వార్త):** "అపర భగీరథుడు" అంటే అటువంటి మహత్తర కార్యానికి సాధనం అయిన ఆధునిక నాయకుడని అర్థం. 31 వార్డులో బోరు తవ్వించి మూడు ట్యాంక్లు నిర్మించడం పట్ల వార్డు ప్రజలు అపరా భగీరథుడని కోరికన శంకరావును వార్డు ప్రజలు అభివర్ణిస్తున్నారు. సొంత నిధులతో సుమారు 10 లక్షల రూపాయలు ఖర్చు పెట్టి ట్యాంకర్లు నిర్మాణం చేశారు. వార్డు ప్రజలు నిత్యము దాహం కేకలు వేస్తూ ఉండడంతో అందుకు స్పందించి సొంత నిధులతో పనులు చేపట్టారు. ట్యాంకర్లు నిర్మాణం అనంతరం అపర భగీరథుని "శంకర్రావు"ను పలువురు టిడిపి నాయకులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీటీపీసీ చైర్మన్ వజ్జ బాబురావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ పీరుకట్ల విఠల్, ఏఎంసీ చైర్మన్ మల్ల శ్రీనివాసరావు, పలువురు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కాశీబుగ్గలో గ్యాస్ బండెడు కష్టాలు

**-మూడు వారాల ముందు బుకింగ్ చేసినా నో సిలిండర్**

**-భారత్ గ్యాస్ గొడౌన్ ఎదుట వినియోగదారుల ఆగ్రహం**

**-బ్లాక్ మార్కెట్‌లో రూ.3000కి విక్రయం**

**-పేదలకు నో డెలివరీ**

**- హోటళ్లకు మాత్రం ఫుల్ సప్లై**

**(పలాస)**

కాశీబుగ్గలో గ్యాస్ సంక్షోభం తీవ్ర రూపం దాల్చింది. మూడు వారాల క్రితమే బుకింగ్ చేసుకున్నా గ్యాస్ సిలిండర్లు అందక విసిగిపోయిన వినియోగదారులు చివరకు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. భారత్ గ్యాస్ గొడౌన్ వద్ద సుమారు వంద మంది వినియోగదారులు గ్యాస్ బండలను చేతబట్టి చేరుకుని నిరసన చేపట్టారు. "బుకింగ్ చేసుకుని 20 రోజులు దాటినా సిలిండర్ ఇవ్వడం లేదు... కానీ డబ్బు ఇస్తే వెంటనే దొరుకుతోంది" అంటూ వినియోగదారులు మండిపడ్డారు. కొంతమందికి గొడౌన్ సిబ్బంది పక్కకు తీసుకెళ్లి గ్యాస్ సిలిండర్లు అందించగా, మిగిలిన వారిని నిర్లక్ష్యం చేయడంతో ఉద్రిక్తత పెరిగింది. ఈ సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. నిరసన చేస్తున్న వారిని అక్కడి నుంచి పంపించారు. అయితే సమస్యకు పరిష్కారం మాత్రం కనిపించలేదు.

### బ్లాక్‌లో విక్రయం..

ఇదిలా ఉండగా, పలాస-కాశీబుగ్గ జంట పట్టణాల్లో గ్యాస్ బ్లాక్ మార్కెట్ ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను చిన్న టిఫిన్ సెంటర్ల నుంచి పెద్ద హోటళ్ల వరకు రూ.2800 నుంచి రూ.3000 వరకు విక్రయిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ అక్రమ వ్యాపారంతో లక్షల రూపాయలు కొల్లగొడుతున్నారని స్థానికులు అంటున్నారు.

### అధికారుల ఉదాసీనత ..

సివిల్ సప్లై అధికారులు హోటళ్లపై సోదాలు చేయకపోవడం, యాజమాన్యంతో కుమ్మక్కయ్యారన్న అనుమానాలకు తావిస్తోంది. బాధ్యత వహించాల్సిన సివిల్ సప్లై డిప్యూటీ తహశీల్దార్ మధు స్థానికంగా లేకపోవడం, ఫోన్ చేసినా స్పందించకపోవడం మరింత అనుమానాలకు దారితీస్తోంది. గ్యాస్ కొరతతో ఇబ్బందులు పడుతున్న వినియోగదారులు జిల్లా ఉన్నతాధికారులు వెంటనే జోక్యం చేసుకుని సరఫరా వ్యవస్థను సక్రమం చేయాలని, బ్లాక్ మార్కెట్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.




# వీరగున్నమ్మకు ఘన నివాళులు



**మందస, ఏప్రిల్ 1(వార్త):** వంశధార సాగు జలసాధన కమిటీ ఆధ్వర్యంలో వీరగున్నమ్మ వర్థంతి వేడుకలు ఘనంగా జరిగాయి. మందస మండలంలోని వీరగున్నమ్మపురం గ్రామం సమీపంలో గల వీరగున్నమ్మ స్థూపం వద్ద జరిగిన వేడుకల్లో వంశధార జలసాధన పతాకవిష్కరణ, పోస్టరు ఆవిష్కరించారు. అధ్యక్షుడు మార్పు మన్మధరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లడుతూ 1940లో ఏప్రిల్ ఒకటిన రైతులకు, మందస జమీందారులకు మధ్య జరిగిన పోరాటంలో సాసుమాన గున్నమ్మ(వీరగున్నమ్మ) వీరమరణం పొందారన్నారు. వంశధార సాగునీరు జలసాధన ఉద్యమానికి నాంది మాత్రమేనని.. ఇదే స్ఫూర్తితో వంశధార నీరు మందస ప్రాంతానికి అలాగే పలాస వేపాడుచెరువు మీదుగా జంతిబంధ కలుపుతూ ఉద్దాన గ్రామాలకు నీరు అందించే వరకు ఈ పోరాటం ఆగదన్నారు. గున్నమ్మ 86వ వర్థంతి జరుపుకొంటున్నామని, ఆమె ఆశయసాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మార్పు మన్మధరావు అధ్యక్షతన మఖరజోల, పిడిమందస, కుంటికోట, బాలిగాం, భిన్నలమదనాపురం, పితాతొలి, బీఎస్ పురం, వీరగున్నమ్మపురం, బొడ్డపాడు, బహదపల్లి, సొండిపూడి, కొత్తపల్లి, సిద్దూరు, అంబుగాం, తాళ్ల భద్ర, మూలిపాడు, హరిపురం, సువర్ణపురం తదితర గ్రామాల నుండి గ్రామ సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీ సభ్యులు, రాజకీయాలకతీతంగా వివిధ పార్టీలకు చెందిన ప్రముఖులు, ప్రజాసంఘాల నాయకులు, రైతు సంఘం నాయకులు రైతులు, ప్రజలు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఘనంగా కోదండరాముని తిరువీధి



**సోంపేట, ఏప్రిల్ 1(వార్త):** సోంపేటలోని చిన్న కోమటి వీధిలో వెలసిన శ్రీ కోదండ రామా ఆలయంలో శ్రీరామ నవమి ఉత్సవాలలో భాగంగా బుధవారం సాయంత్రం స్వామివారి తిరువీధుల కార్యక్రమం వైభవంగా జరిగింది.

చిన్న కోమటి వీధి నుంచి మొదలైన ఊరేగింపు కార్యక్రమంలో సీత రామ లక్ష్మణ ఉత్సవ విగ్రహాలను ప్రత్యేక రథంలో పలు వీధుల గుండా ఊరేగింపు జరిపారు. చిన్న కోమటి వీధి, పెద్ద కోమటి వీధి, మెయిన్ రోడ్డు మీదుగా టౌన్ హాల్ వీధి నుంచి సూర్య వాస గుండా ఆలయానికి స్వామివారికి తిరువీధులు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు రమణాచార్యుల వేదమంత్రాలతో సాంస్కృతిక కార్యక్రమాలతో ఎంతో ఉత్సాహంగా భక్తిశ్రద్ధలతో ఈ కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేశారు.

ఆలయ ట్రస్ట్ కమిటీ చైర్మన్ బీన ఆనందరావు, కమిటీ సభ్యులతో పాటు ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి గౌతు శివాజీ దంపతులు అలాగే వడ్డీ శివశంకర్ దున్న ప్రకాష్ రెల్ల నారాయణ, బీన ఈశ్వరరావు, చిత్రాడ శేఖర్ పొందూరు రాజు తదితరులు తిరువీధులలో పాల్గొన్నారు.

# అమరావతిపై అక్కసు ఏల?

### -అభివృద్ధిని అడ్డుకోవడమే వైసీపీ లక్ష్యమా?

### -జిల్లా గ్రంధాలయ చైర్మన్ విఠల్ ధ్వజం

**పలాస, ఏప్రిల్ 1(వార్త):** రాజధాని అమరావతి విషయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న తీరుపై శ్రీకాకుళం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పీరుకట్ల విఠల్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అమరావతిపై వైసీపీకి ఎందుకంత అక్కసో అర్థం కావడం లేదని ఆయన ప్రశ్నించారు. బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తును తాకట్టు పెట్టేలా వైసీపీ చేస్తున్న అబద్ధపు ప్రచారాలను ఎండగట్టారు. నాడు మద్దతు.. నేడు విద్వేషం, "నాడు ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో ఇదే జగన్ అసెంబ్లీ సాక్షిగా అమరావతికి మద్దతు పలికారు. రాజధాని 3 వేల ఎకరాల్లో కాదు, 30 వేల ఎకరాల్లో ఉండాలని, అది కూడా విజయవాడ-గుంటూరు మధ్యే ఉండాలని స్పష్టం చేశారు. కానీ అధికారం చేతికి రాగానే మాట తప్పి, మడమ తిప్పి 'మూడు రాజధానుల' పేరుతో రాష్ట్ర అభివృద్ధిని పదేళ్లు వెనక్కి నెట్టారు" అని విఠల్ విమర్శించారు. అబద్ధపు ప్రచారాలతో అభద్రతాభావం నెలకొందని, అమరావతి నిర్మాణం కోసం భూములిచ్చిన రైతులకు లేని బాధ, అటు కేంద్ర ప్రభుత్వానికి లేని అభ్యంతరం, సామాన్య ప్రజలకు లేని వ్యతిరేకత కేవలం వైసీపీ నేతలకు మాత్రమే ఎందుకు ఉందని ఆయన నిలదీశారు. ప్రస్తుత ప్రభుత్వం అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ, పనులను వేగవంతం చేస్తుంటే.. మళ్లీ పాత విద్వేషాలను రగిల్చే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. పెద్ద కంపెనీలు, ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు పెట్టుబడులతో ముందుకు వస్తుంటే, వారిలో అభద్రతాభావాన్ని నింపి రాష్ట్రాన్ని సర్వనాశనం చేయడమే వైసీపీ ప్రధాన ఉద్దేశ్యంగా కనిపిస్తోందని ఆరోపించారు. కార్యకర్తలు ఆత్మపరిశీలన చేసుకోవాలని, రాష్ట్రంలో ఎన్నో ప్రజా సమస్యలు ఉన్నా, వాటిని వదిలేసి పనిగట్టుకుని ప్రెస్ మీట్లు పెట్టి అమరావతిపై తప్పుడు ప్రచారాలు చేయడం హాస్యాస్పదమని విఠల్ అన్నారు. తన కేడర్ జారిపోకుండా ఉండేందుకు జగన్ ఆడుతున్న ఈ డ్రామాలను ప్రజలు గమనిస్తున్నారని హెచ్చరించారు. వైసీపీ కార్యకర్తలు కూడా ఒక్కసారి ఆత్మపరిశీలన చేసుకోవాలని, అభివృద్ధికి అడ్డుపడటం వల్ల రాష్ట్రానికి జరుగుతున్న నష్టాన్ని గుర్తించాలని ఆయన సూచించారు. అమరావతి చట్టబద్ధతను అడ్డుకోవాలని చూడటం దుర్మార్గమని, న్యాయవ్యవస్థ, కేంద్రం అండతో అమరావతి కల సాకారం కాబోతోందని, తప్పుడు ప్రచారాలతో పెట్టుబడిదారులను భయపెట్టొద్దని హితవు పలికారు.






## వైభవంగా ఉమారామలింగేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవం

**సరుబుజ్జిలి, ఏప్రిల్ 1(వార్త):** సరుబుజ్జిలిలో ఉమారామలింగేశ్వర స్వామి దేవాలయ 11 వార్షికోత్సవం వైభవంగా జరిగింది. బుధవారం అమ్మవారికి దుర్గ సూక్త అభిషేకం, పాలంకరణ సామూహిక శ్రీ చక్ర పూజ బాలముల మంత్ర హోమం పూర్ణాహుతి పూజలు చేశారు. శివపార్వతుల ఉత్సవ విగ్రహాలను పురవీధుల్లో ఊరేగింపు చేసి పవలింపు సేవ పూజలు చేశారు. వేడుకలకు శ్రీ వీరాంజనేయ యువజన సంఘం కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు చేశారు. శ్రీఉమా రామలింగేశ్వర స్వామి కృపతో.. సాధించాలని కోరుకుంటూ పూజలు చేసినట్లు తెలిపారు. కార్యక్రమం, ఆలయ కమిటీ సభ్యులు, అసోసియేషన్ సభ్యులు ఉన్నారు. దేవుడు అండగా ఉండాలని కోరుకుంటూ పూజలు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ శ్రీ వీరాంజనేయ యువజన సంఘం కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఘనంగా స్వర్ణ భారతి స్నాతకోత్సవం



**ఇచ్ఛాపురం, ఏప్రిల్ 1 (వార్త):** ఇచ్ఛాపురం స్వర్ణ భారతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ లో 5 వ తరగతి విద్యార్థుల స్నాతకోత్సవం చిన్నారులు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా స్వర్ణభారతి విద్యాసంస్థల అధ్యక్షులు చాట్ల, తులసిరాస్ రెడ్డి సరస్వతి దేవి చిత్రపటానికి పూలమాలలతో అలంకరించి, జ్యోతిప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రాథమిక విద్య పూర్తి చేసుకొని, ప్రాథమికోన్నత, ఆపైగా ఉన్నతి పాఠశాలల విద్య అభ్యసించేక్రమంలో ఇటువంటి కార్యాక్ర మాలు నిర్వహించడం చాలా ఆనందించ దగ్గ విషయమనిపేర్కొన్నారు. భవిష్యత్తులో వారు కోరుకోని లక్ష్యాలకు మార్గం సుగమం చేసే సామర్థ్యం స్వర్ణభారతి విద్యాసంస్థలకే చెందుతుందని పేర్కొన్నారు.కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గౌరిశంకరరెడ్డి హాజరయ్యారు.విశిష్ట అతితులుగా సుజాత , కోఆర్డినేటర్ చాట్ల నీలిమ , హైస్కూల్ ప్రిన్సి పాల్ శ్రీనివాస్, వైసీప్రిన్సిపాల్ బి. లోలాలక్ష్మిమిస్, విజయ లక్ష్మీ, గుణవతి, చంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు . కార్యక్రమంలో విద్యార్థులకు స్వర్ణ భారతి విద్యాసంస్థల అభ్యర్థులు చాట్ల తులసి దాస్ రెడ్డి చిన్నారులకు పత్రాలు అందించారు. విధ్యార్థుల సాంస్కతిక ప్రదర్శనలు, నృత్య ప్రదర్శనలతో అలరించారు.

## లేబర్ కోడ్స్ అమలుకు వ్యతిరేకంగా బ్లాక్ డే

**మందస, ఏప్రిల్ 1(వార్త):**లేబర్ కోడ్స్ అమలుకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా బ్లాక్ డే నిర్వహించాలని అఖిలపక్ష కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా మందస మండలంలోని హరిపురంలో లేబర్ కోడ్స్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.తేజేశ్వరరావు, జిల్లా కార్యదర్శులు ఎన్.గణపతి, కె.కేశవరావులు మాట్లాడుతూ కార్పొరేట్ల ప్రయోజనం కోసం తెచ్చిన ఈ లేబర్ కోడ్స్ కార్మికులకు ఉరి తాళ్ళు వంటివన్నారు. ఈ ఉరి నుండి తప్పించుకొని కార్మికులు జీవించాలంటే లేబర్ కోడ్లు రద్దు చేసే వరకు, అవసరం అయితే ఈ ప్రభుత్వాన్నే రద్దు చేసేవరకు కార్మికవర్గం పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. గతంలో ఉన్న 29కార్మిక చట్టాలను యధావిధిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. బ్రిటిష్ కాలంలో పోరాడి సాధించుకున్న చట్టాలు రద్దు చేయడం దూర్మార్గం అని అన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు పి.దేవేంద్ర, ఆర్.దిలీప్ కుమార్, రైతు సంఘం నాయకుడు ఎం.ధర్మారావు, వివిధ సంఘాల నాయకులు కె.కృష్ణారావు, ఎస్.వల్లభరావు, ఎన్.లచ్చయ్య, ఎ.కృష్ణారావు, పి.కూర్మారావు, ఎన్.షణ్ముఖరావు, రాజు, దుర్యోధన, ఆర్. పాపారావు, అప్పలస్వామి, ఆర్.హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## జి.సి.సి హాట్ బజార్ ప్రారంభం

**సారవకోట, ఏప్రిల్ 1(వార్త):** సారవకోట మండలంలో జి.సి.సి హాట్ బజార్‌ను బుధవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొని బజార్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అధ్యక్షులు చిన్నాల కూర్మినాయుడు, రాష్ట్ర బీసీ సెల్ అధికారి ధర్మాన తేజ్ కుమార్, పీసీసీస్ ఛైర్మన్ సురవరపు తిరుపతి రావు తదితరులు పాల్గొన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో కాంట్రాక్టర్లు నక్క తవిటీనాయుడు, శిమ్మ రామకృష్ణ, ఇప్పిలి ఆంజనేయప్రసాద్, దామ ఆదినారాయణ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అదేవిధంగా ఎంపీటీసీలు, సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యాపార అవకాశాలను పెంపొందించే లక్ష్యంతో జి.సి.సి హాట్ బజార్ ప్రారంభించామన్నారు.



# ఇచ్ఛాపురం సమస్యలు పరిష్కరించాలి

**ఇచ్ఛాపురం, ఏప్రిల్ 1(వార్త):** ఇచ్ఛాపురం మున్సిపాలిటీ పరిధిలో తీవ్రంగా పడిపోయిన ప్రాథమిక సదుపాయాల నేపథ్యంలో, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా కన్వీనర్, సంఘసేవకురాలు డాక్టర్ సీపాన గుణవతి ఆధ్వర్యంలో బుధవారం మున్సిపల్ కమిషనర్ రమేష్‌కి పిటిషన్ ఇచ్చారు. తాగునీటి కొరత, దుర్భర రోడ్లు, పని చేయని డ్రైనేజీలు, ట్యాంకర్ నీటి పంపిణీలో ప్రమాదకర పరిస్థితులు ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయని సంఘం నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాల్సిన అవసరం ఉందని వారు అధికారులు డిమాండ్ చేశారు.

### పిటిషన్‌లో ప్రస్తావించిన ప్రధాన సమస్యలు

జల్ జీవన్ మిషన్ అమలు ఆలస్యమవడం వల్ల అనేక వార్డుల్లో ఇప్పటికీ తాగునీటి సరఫరా అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గృహిణులు, వృద్ధులు, చిన్నారులు అత్యంతగా ప్రభావితమవుతున్నారు.

### రోడ్ల దుర్భర స్థితి

వర్షాలు, అటు నిర్వహణ లోపం కారణంగా రోడ్లు గుంతలతో నిండిపోయి ప్రయాణాలు కష్టసాధ్యమయ్యాయి. రవాణా అంతరాయం, ప్రమాదాలు పెరిగే పరిస్థితి నెలకొంది.

### డ్రైనేజీ వ్యవస్థలో లోపాలు

అనేక ప్రాంతాల్లో డ్రైనేజీలు మూసుకుపోయి చెత్తతో నిండిపోయాయి. దుర్వాసన, దోమల పెరుగుదల, వ్యాధుల ప్రబలింపు వంటి అంశాలను సంఘం బాధ్యతాయుతంగా చర్చించింది.

### ట్యాంకర్ నీటి పంపిణీ.. ప్రమాదాలు

కల్వర్టులపై రక్షణ కవర్లు లేకపోవడంతో ట్యాంకర్లు రోడ్డుపైనే నిలిపి నీరు సరఫరా చేయాల్సి వస్తోంది. దీతో మహిళలు, పిల్లలకు ప్రమాదకర పరిస్థితులు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు.

### రాజ్యాంగ - మానవహక్కుల ఉల్లంఘన

తాగునీరు, పరిశుభ్రత, భద్రత, ఆరోగ్యకర జీవన వాతావరణం వంటి అంశాలు అందకపోవడంఆర్టికల్ 21 సహా రాజ్యాంగపరమైన హక్కుల ఉల్లంఘనగా అభివర్ణించారు.

ఇచ్ఛాపురం మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.50 కోట్లు ప్రత్యేక నిధులు కేటాయించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం బలంగా డిమాండ్ చేసింది. కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్. గుణప్రసాద్, జిల్లా అడ్వైజర్ కంది గోవిందరాజులు, ఇచ్ఛాపురం మండల కన్వీనర్ సాలిన ఢిల్లీరావు, మహిళా కన్వీనర్ సాలిన పద్మ, మద్దిల సిమ్మయ్య, సాలిన నారాయణ, పాలిన నీలాద్రి, సప్ప లీలావతి, గౌరి, నర్తు లక్ష్మి , స్వప్ననాగమణి, నీలూ సహనీ, ఇతర బీసీ సంఘ నాయకులు పాల్గొన్నారు.



### కమిషనర్ సానుకూల స్పందన

వినతిపత్రాన్ని స్వీకరించిన కమిషనర్, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి "వారం రోజుల్లో ప్రధాన సమస్యల పరిష్కారానికి చర్యలు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. దీంతో స్థానిక ప్రజల్లో స్వల్ప నమ్మకం, ఆశలు చిగురించాయి.

## ఘనంగా ఒడిశా దినోత్సవం



**ఇచ్ఛాపురం, ఏప్రిల్ 1(వార్త):** ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఒడిశా దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఒడిశా బహుముఖ సమాజ సంక్షేమ సాంస్కృతిక కేంద్రం, ఇచ్ఛాపుర్లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఒడియా భాషా సాహిత్య విభాగంబెర్హంపూర్ లోని వారి సంయుక్త కృషితో ఈ దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఇందులో, మహావిద్యాలయ ఆసుపత్రి అధ్యక్షుడు కే. శ్రీనివాస రావు అధ్యక్షత వహించగా, బెర్హంపూర్ సాంస్కృతిక కేంద్రం అధ్యక్షుడు, యోగ అలంకార్ పాత్రా ముఖ్య అతిథిగా ఒడియాలో ఉపన్యాసం ఇచ్చారు. అధ్యక్షుడు డా. శంకరన్ . డా. కైలాష్ త్రిపాఠి, డా. ప్రకాష్ పణిగ్రాహి, కవయిత్రి పద్మిని మిశ్రా, మహమ్మద్ అన్సర్ ముఖ్య వక్తలుగా తమ ప్రసంగాలు చేశారు. ఒడియా విభాగాధిపతి డా. రాజేంద్ర కుమార్ త్రిపాఠి అతిథులను పరిచయం చేసి, సమావేశాన్ని సమన్వయం చేశారు. పాఠశాల ఒడియా విద్యార్థులు ఒడియా దినోత్సవంలో పాల్గొనిగితా ఒడియా ప్రజలచే వ్రాయబడిన వారి వ్యాసాలు కవితలకు సర్టిఫికెట్లు బహుమతులు అందజేశారు, విభాగ అధ్యాపకురాలు డా. భగవతి నాయక్ అతిథులకు ధన్యవాదాలు తెలిపారు.

## గ్యాస్ ఏజెన్సీ అక్రమాలపై చర్యలు తీసుకోండి



**ఇచ్ఛాపురం ఏప్రిల్ 1(వార్త):** కమర్షియల్ సిలెండర్ లు ఇవ్వకుండా అక్రమాలకు పాల్పడుతున్న గ్యాస్ ఏజెన్సీ పై చర్యలు తీసుకోవాలని స్వేచ్ఛ వతి హోటల్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ఒనర్స్ అసోసియేషన్ కోరింది. గత రెండు రోజులు గా సామూహికంగా హోటల్ లు బంద్ చేసిన నేపథ్యంలో పట్టణ పోలీస్ స్టేషన్లో వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ కొండ శంకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ కాళ్ల దిలీప్ సమక్షంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పాడ తులసయ్య రెడ్డి, గవరయ్య,ఆనంద్ సుందర రావు బాబుల హేమ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## అందరిని సేవించు-అందరిని ప్రేమించు

### -రామకృష్ణపురం సత్యసాయి విద్యా విహార్ విద్యార్థుల ఔన్నత్యం




**పలాస, ఏప్రిల్ 1 (వార్త):** భగవాన్ శ్రీ సత్యసాయిబాబావారు తన అవతార దివ్య సందేశాలలో ఎల్లప్పుడూ ముఖ్యంగా అందరిని సేవించు-అందరిని ప్రేమించు అని చెబుతూ శ్రీ సత్య సాయి విద్యావిహార్ ట్రస్ట్ చైర్మన్ మల్ల రామేశం చెప్పారు. ప్రతీవారు వారి వారి రోజువారీ ఖర్చులు తగ్గించుకొని (సెల్లింగ్ ఆన్ డిసైర్స్ కోడ్) తద్వారా పొదుపు చేసిన మొత్తంతో, సమాజానికి సేవలు చేయమని సందేశాన్ని ఇచ్చేరు, తదనుగుణంగా రామకృష్ణాపురములో చెందిన శ్రీ సత్యసాయి విద్యావిహార్ విద్యార్థి విద్యార్థులు, గత 11 సం!!ల నుండి, వాళ్ళ వాళ్ళ పాకెట్ మనీలో కొంత మిగిల్చికొంటూ, తద్వారా మిగిలిన మొత్తంతో ప్రతీనెల 1వ తారీఖున నారాయణసేవ చేస్తున్నారు. బుధవారం ఏప్రిల్ 1వ తారీకు సందర్భంగా షిర్డీసాయి మందిరం దగ్గర్లో ఉన్న నారాయణలకు ఆహార ప్రసాదం, స్వామివారి విభూతి, స్వామివారి చిత్రపఠాన్ని విద్యార్థులు అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ రామేశం మాట్లాడుతూ మనిషి గొప్పతనం అతని సంపదలో కాదు, అతని హృదయంలో ఉంటుందని, సేవాభావం, ప్రేమ-ఇవే మన జీవితాన్ని అర్థవంతంగా చేస్తాయని తెలిపారు. ఇది మనలో మానవత్వం, దయ, సహనం పెంచే సూత్రమని వివరించారు. కార్యక్రమంలో నారాయణసేవా ఇంఛార్జ్ దాలేసు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## 90.5 శాతం పింఛన్ల పంపిణీ పూర్తి

**నరసన్నపేట, ఏప్రిల్ 1(వార్త):** సారవకోట మండలంలో బుధవారం నాటికి 90.5 శాతం పింఛన్ల పంపిణీ పూర్తి అయినట్లు ఎంపీడీఓ మోహన్ కుమార్ తెలిపారు. మండలంలోని 35 పంచాయతీల్లో సచివాలయం సిబ్బంది ఉదయం నుంచి గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి పింఛన్లు పంపిణీ చేసినట్లు వివరించారు. పింఛన్ దారులకు సకాలంలో సహాయం అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. కొంతమంది పింఛన్ దారులు గ్రామాల్లో అందుబాటులో లేకపోవడంతో మిగిలిన వారికి గురువారం పింఛన్లు అందజేయనున్నట్లు తెలిపారు.



## అలుదులో చలివేంద్రం ప్రారంభం



**సారవకోట, ఏప్రిల్ 1(వార్త):** సారవకోట మండలం అలుదు గ్రామంలో అదే గ్రామానికి చెందిన విజయ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం చలివేంద్రం ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు చల్ల ఆనందరావు ప్రారంభించారు. చల్ల జగ్గయ్య అమ్మనమ్మ జ్ఞాపకార్థంగా గత కొన్ని సంవత్సరాలుగా ప్రతి వేసవిలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆనందరావు తెలిపారు. వేసవి కాలంలో గ్రామ ప్రజలు, ప్రయాణికులు దాహార్తి నివారణకు ఈ చలివేంద్రం ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. సేవా దృక్పథంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని గ్రామస్థులు అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు సమాజానికి ఎంతో మేలు చేస్తాయని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ట్రస్ట్ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.


## సర్పంచుల సేవలకు ఎమ్మెల్యే అభినందనలు



**సారవకోట, ఏప్రిల్ 1(వార్త):** గత ఐదు సంవత్సరాలుగా గ్రామపంచాయతీల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంలో కీలక పాత్ర పోషించిన సర్పంచులందరికీ నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి అభినందనలు తెలిపారు. బుధవారం సారవకోట మండల కేంద్రంలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో సర్పంచులు ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామస్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతం కావడంలో సర్పంచుల కృషి ఎంతో ముఖ్యమని అన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి, వాటికి తగిన పరిష్కారాలు చూపుతూ గ్రామాల పురోగతికి సేవలందించినందుకు సర్పంచులను ప్రత్యేకంగా ప్రశంసించారు. భవిష్యత్తులో కూడా ఇదే విధంగా ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు చిన్నాల కూర్మినాయుడు, రాష్ట్ర అధికార పార్టీ బీసీ సెల్ కన్వీనర్ ధర్మాన తేజ్ కుమార్, ఇతర ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలలోనే నాణ్యమైన విద్య

**జలుమూరు, ఏప్రిల్ 1(వార్త):** చిన్నదుగాం గ్రామంలో అడ్మిషన్ల కోసం నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్‌ను ఎంఈఓ-2 ఎన్వీఆర్ఎస్ ప్రసాదరావు బుధవారం పరిశీలించారు. ఉదయం పాఠశాలకు చేరుకున్న ఆయన హెచ్ఎం వాన శోభన్ బాబు, ఉపాధ్యాయులతో కలిసి గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ముఖ్యంగా ప్రైవేట్ పాఠశాలలకు తమ పిల్లలను పంపిస్తున్న తల్లిదండ్రులను కలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్యా బోధన, సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని వారికి వివరించారు. పిల్లల భవిష్యత్తు దృష్ట్యా ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.





# చేనేత కార్మికులకు అండగా ప్రభుత్వం

### -బీఎస్ పురంలో నేతన్నలకు ఉచిత విద్యుత్

### -ఎన్టీఆర్ ఫించను భరోసా

### అందజేసిన దేశం నాయకులు

**మందస, ఏప్రిల్ 1(వార్త):** చేనేత కార్మికులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని ఏపీటీపీసీ చైర్మన్ వజ్జ బాబురావు, గ్రంథాలయ చైర్మన్ పీరకట్ల విఠల్ రావు, మందస మండల అధ్యక్షుడు బావన దుర్యోధన, మండల కార్యదర్శి సాలిన మాధవరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నారు. మందస మండలంలోని భైరిసారంగపురం గ్రామంలో చేనేత కార్మికులకు 200 యూనిట్స్ వరకు ఉచిత విద్యుత్ సరఫరా పథకాన్ని అమలు చేసిందన్నారు. మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు చేనేత కార్మికులకు అండగా నిలవాలనే దృక్పథంతో తీసుకున్న నిర్ణయం కొరకు ఆంధ్రరాష్ట్రంలో ఎన్నో ఆర్థిక సమస్యలు ఉన్నప్పటికీ సీఎం చంద్రబాబునాయుడు చేనేత కార్మికులు కోసం రూ.150కోట్ల నిధులు మంజూరు చేసి శ్రీకారం చుట్టారని తెలిపారు. చేనేత కార్మికులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ఎన్టీఆర్ పెన్షన్ కార్యక్రమంలో పాల్గొని, ఆనాడు స్వర్గీయ నందమూరి తారక రామారావు చేపట్టిన 30రూపాయల పెన్షన్ నుండి ఈనాడు నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన 4000 వేల రూపాయల పెన్షన్ ల ఘనత మన తెలుగు దేశం పార్టీదేనన్నారు. టీడీపీ ప్రభుత్వం పెన్షన్లు 2000 నుంచి 3000లకు, 3000ల నుండి 4000వేల రూపాయల వరకు పెంచడమనేది మన నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోనే సాధ్యపడిందన్నారు. ఆ ఘనత ఒక్క తెలుగుదేశం పార్టీకే సాధ్యమన్నారు. పలాస శాసనసభ్యురాలు గౌతు శిరీషా ఆదేశాల మేరకు ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ వెల్ఫేర్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి తాతారావు, బాలిగాం పిఏసీఎస్ చైర్మన్ లబ్బ రుద్రయ్య, ముంజేటి చంద్రశేఖర్, యూనిట్ ఇంచార్జీ తమ్మినేని ధనుంజయ, యూనిట్ కో ఇంచార్జీ చింతాడ లక్ష్మీనారాయణ, రట్టి లింగరాజు, డుంకురు తిరుపతి, తెలుగు యువత ఔగాన ఈశ్వరరావు, అడ్డి ఈశ్వరరావు, గొర్లె హరీష్, పోలాకి భాస్కరరావు తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అడ్డంగా వచ్చిన అడవిపంది..అదుపు తప్పిన బైక్

### -ఇద్దరు గిరిజనులకు తీవ్ర గాయాలు

**మందస, ఏప్రిల్ 1(వార్త):** ద్విచక్రవాహనంపై వస్తున్న ఇద్దరు గిరి జనులకు అడవిపంది శాపంగా మారింది. అడవిపందిని ఢీకొని ద్విచక్ర వాహనం నుంచి జారి పడి తీవ్ర గాయాల పాలయ్యారు. మందస మండలంలోని చీపి గ్రామానికి చెందిన సవర ప్రదీప్, సవర సూర్యారావు ఒడిశాలో జరడ గ్రామానికి వెళ్ళి, తిరిగి స్వగ్రామానికి వస్తుండగా.. కుల్లాడి వద్ద అడవి నుంచి హటాత్తుగా అడవిపంది రావడంతో వారు దీనిని ఢీకొన్నారు. దీంతో వాహనం అదుపు తప్పడంతో రోడ్డుపై పడిపోయారు. ఈ ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. ప్రత్యక్షంగా చూసిన గిరిజనులు 108కు సమాచారం అందివ్వడంతో మందస 108 అంబులెన్స్ ఈఎంటీ ఉప్పాడ గోపాలక్రిష్ణ, పైలట్ వాయలపల్లి మురళీమోహన్ సంఘటనా స్థలానికి చేరుకుని, క్షతగాత్రులను మందస మండలంలోని హరిపురం సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో ప్రదీప్, సూర్యారావులను అదే అంబు లెన్స్‌లో టెక్కలి జిల్లా ఆసుపత్రికి తీసుకు వెళ్లారు. మందస పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.



# కొత్తపల్లిలో దివ్యమైన అభివృద్ధి

### -పలు పనులు ప్రారంభం

### -ఐదేళ్లలో పూర్తిస్థాయిలో అభివృద్ధి

### చేశానన్న సర్పంచ్ సేనాపతి

**మందస, ఏప్రిల్ 1(వార్త):** కొత్తపల్లి పంచాయతీ అభివృద్ధి పథాన నడిపించినట్టు సర్పంచ్ సేనాపతి దివ్య చెప్పారు. మందస మండలంలోని కొత్తపల్లిలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం నిధులతో చెత్త నుండి సంపద కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం కొత్తపల్లిలోనే మహేంద్రతనయ నది ఒడ్డున స్మశానవాటిక, సామాజిక మండపాలను కూడా సర్పంచ్ దివ్య ప్రారంభించారు. అనంతరం ఆమె ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ.. కొత్తపల్లి పంచాయతీ అభివృద్ధి పథాన నడిపించామన్నారు. అధికారులు, ప్రజలు ఎంతగానో సహకరించారన్నారు. పదవీకాలం ముగుస్తున్న తరుణంలో కూడా ఈ మూడు అభివృద్ధి పనులను పూర్తి చేయగలిగామన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో సర్పంచ్ సేనాపసతి దివ్యతో పాటు వార్డు సభ్యులు, పంచాయతీ ప్రజలు పాల్గొన్నారు.






## అక్రమ నిర్మాణంపై చర్యలెప్పుడు?

**నరసన్నపేట, ఏప్రిల్ 1(వార్త):** నరసన్నపేట ప్రధాన రహదారిలోని సెగిడివీధి వద్ద అక్రమంగా ఏర్పాటు చేసిన విశాఖ డైరీ నిర్మాణాన్ని తొలగించడంలో అధికారులు ఆలస్యం చేస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అనధికారికంగా కమర్షియల్ వినియోగానికి ఎన్ఓసీ మంజూరు చేయడం ద్వారా గ్రామపంచాయతీ తప్పు చేసిందని ప్రజలు ఆరోపిస్తున్నారు. అలాగే విద్యుత్ శాఖ అధికారులు కూడా సహకరించడం ఆశ్చర్యకరమని పేర్కొంటున్నారు. పట్టణంలో అక్రమ నిర్మాణాలు విస్తృతంగా జరుగుతున్నాయని, దీనికి సంబంధించి లక్షల రూపాయలు చేతులు మారుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రతిరోజూ ఆక్రమణలు, అనధికార నిర్మాణాలపై చర్చలు జరుగుతున్నప్పటికీ అధికారులు స్పందించడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, అక్రమ నిర్మాణాన్ని తొలగించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అధికార పార్టీ నాయకుల ఒత్తిడికి లోనుకాకుండా నిష్పాక్షికంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. గ్రామపంచాయతీ అధికారుల వ్యవహారంపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది.




## పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



**జలుమూరు, ఏప్రిల్ 1(వార్త):** పౌష్టిక ఆహారం తీసుకోవడం ద్వారా మాత్రమే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని ఎంఎల్హెచ్పీ అమ్ములు తెలిపారు. బుధవారం జలుమూరు మండలం లింగాలవలస పాఠశాలలో హెచ్ఎం శ్రీను ఆధ్వర్యంలో పీర్ ఎడ్యుకేటర్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు సూచనలు అందజేశారు. కౌమార దశలో ఆరోగ్యాన్ని ఎలా సంరక్షించుకోవాలో వివరించారు. మంచి ఆహారపు అలవాట్లు, శుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. పీర్ ఎడ్యుకేటర్స్‌గా కొంతమంది విద్యార్థులను ఎంపిక చేసి వారికి ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు పరస్పరం అవగాహన పెంపొందించుకుని ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు.

## ఉపాధి హామీ పనులకు శ్రీకారం



**నరసన్నపేట, ఏప్రిల్ 1(వార్త):** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనులను ప్రారంభించినట్లు సర్పంచ్ బోడి రామన్న, ఉప సర్పంచ్ కిల్లం శెట్టి సత్యనారాయణ తెలిపారు. బుధవారం నరసన్నపేట మండలం కిల్లాం పంచాయతీలో పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఉపాధి హామీ పథకం ద్వారా అందుతున్న అవకాశాలను వేతనదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామ అభివృద్ధికి ఈ పనులు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. స్థానిక యర్రప్ప చెరువులో ఉపాధి హామీ పనులను సుమారు 150 మంది వేతనదారులతో చేపడుతున్నట్లు ఉపాధి హామీ సిబ్బంది తెలిపారు. గ్రామస్థులకు ఉపాధి కల్పించడంతో పాటు, నీటి వనరుల అభివృద్ధి లక్ష్యంగా ఈ పనులు కొనసాగుతున్నాయి.

## ఘన జీవామృతం పంటకు ఎంతో మేలు



**సోంపేట ఏప్రిల్ 1(వార్త):** సేంద్రీయ విధానంలో ఘనజీవామృతాన్ని పంటలకు వినియోగించడం ఎంతో ప్రయోజనకరమని సేంద్రియ వ్యవసాయం మాస్టర్ ట్రైనర్ కుమారి పేర్కొన్నారు. ఈ మండలం పలాసపురం గ్రామంలో బుధవారం ఘనజీవామృతం తయారీ పై రైతులకు అవగాహన కల్పించారు. రైతుల సమక్షంలో 500 కిలోల ఘనజీవామృతాన్ని తయారు చేశారు. రానున్న ఖరీఫ్ సీజన్లో పొలంలో ఘనజీవామృతం వేసి కలియ దున్నడం వలన సూక్ష్మజీవులు బాగా వృద్ధి చెందుతాయని రైతులకు తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది కుమారి కృష్ణవేణి స్రవంతి పుష్పలత రైతులు పాల్గొన్నారు.

## 50శాతం రాయితీపై పశువుల దాణా పంపిణీ



**మందస, ఏప్రిల్ 1(వార్త):** మందస పట్టణంలో పాడి రైతులకు 50శాతం రాయితీపై పశువుల దాణా పంపిణీ చేశారు. మందస, హరిపురం పశు వైద్యాధికారులు డాక్టర్ దువ్వాడ శ్రీకాంత్, డాక్టర్ కిల్లి ఉమా భారతి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ముందుగా నమోదు చేసుకున్న 81 లబ్ధిదారులకి 1110రూపాయలు విలువ చేసే 50 కేజీల దాణా బస్తాను 50% రాయితీపై 555 రూపాయలకు సరఫరా చేశారు. కార్యక్రమంలో మందస మండల పశు సంవర్ధక శాఖ సిబ్బంది దర్మేంద్ర, రవి, కళ్యాణ్, ఇంతియాజ్, మురళి, సురేష్, రాజ్యలక్ష్మి, పార్వతి, శ్రావణి, ఉమతో పాటు పాడి రైతులు పాల్గొన్నారు.

## శ్రీకాకుళంలో పీఎం ఇంటర్న్‌షిప్ మెగా డ్రైవ్

**శ్రీకాకుళం, ఏప్రిల్ 1 (వార్త):** జిల్లాలోని నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణతో పాటు ఆర్థిక భరోసా కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్' పథకం కింద మెగా రిజిస్ట్రేషన్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి యు. సాయి కుమార్ తెలిపారు. ఈ నెల 2, 4వ తేదీల్లో శ్రీకాకుళం నగరం డి.ఆర్.డి.ఏ కాంప్లెక్స్‌లోని నైపుణ్యాభివృద్ధి కార్యాలయంలో ఈ డ్రైవ్ జరుగుతుంది. 18 నుండి 25 ఏళ్ల లోపు వయస్సు ఉండి, ఎస్ఎస్సీ, ఐటిఐ, పాలిటెక్నిక్, డిగ్రీ లేదా బీటెక్ విద్యార్హత కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. ఈ పథకానికి ఎంపికైన వారికి ఏడాది పాటు నెలకు రూ. 5,000 స్టైఫండ్‌తో పాటు, పరిశ్రమల నుంచి అదనంగా రూ. 500 ఆర్థిక సాయం అందుతుంది. వీటితో పాటు ఒకేసారి ఇచ్చే ప్రోత్సాహకం కింద రూ. 6,000 చెల్లిస్తారు. అలాగే పీఎం జీవన్ జ్యోతి, సురక్షా బీమా పథకాల ద్వారా వీరికి ఉచిత ఇన్సూరెన్స్ సౌకర్యం కూడా ఉంటుంది. ఆసక్తి గల అభ్యర్థులు నేరుగా https://pminternship.mca.gov.in వెబ్‌సైట్‌లో గానీ లేదా పైన పేర్కొన్న తేదీల్లో నేరుగా జిల్లా కార్యాలయానికి వచ్చి గానీ తమ పేర్లను నమోదు చేసుకోవచ్చని అధికారులు తెలిపారు.

# సంక్షేమ పథకాలే ప్రజలకు ఆధారం

### - ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

**నరసన్నపేట, ఏప్రిల్ 1 (వార్త):** సంక్షేమ పథకాలు సమాజంలోని బలహీన వర్గాలకు బలమైన ఆధారంగా నిలుస్తున్నాయని నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి తెలిపారు. నరసన్నపేట నియోజకవర్గంలోని రావులవలస గ్రామంలో నిర్వహించిన పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు స్వయంగా పింఛన్‌లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వృద్ధులు, వికలాంగులు, విధవలకు ప్రతి నెలా సమయానికి పింఛన్‌లు అందించడం వల్ల వారి జీవన విధానం మరింత సురక్షితంగా మారుతోందన్నారు. ప్రజల సమస్యలను దగ్గరగా అర్థం చేసుకుని వాటికి పరిష్కారం చూపించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. గ్రామీణ స్థాయిలోనే సేవలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల లబ్ధి చేకూరేలా కృషి చేస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి ప్రజల జీవన ప్రమాణాలను మరింత మెరుగుపరచాలని ప్రభుత్వం సంకల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు వెంకటేష్, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# పేదలను ఆదుకుంటున్న కూటమి ప్రభుత్వం



### -క్లస్టర్ ఇన్‌చార్జి ముంజేటి చంద్రశేఖర్

**మందస, ఏప్రిల్ 1(వార్త):** పేదలకు కూటమి ప్రభుత్వం ఆదుకుంటోందని క్లస్టర్ ఇన్ చార్జి ముంజేటి చంద్రశేఖరరరావు అన్నారు. మందస మండలంలోని జిల్లుండ పంచాయతీలో గల డిమిరియా గ్రామంలో ఎన్టీఆర్ పింఛను భరోసా పథకం కింద నగదును లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందజేయడం జరుగుతోందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్లు పెంచడం జరిగిందని, వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, వితంతువు తదితర లబ్ధిదారులకు ఈ పథకం ఎంతగానో ఆదుకుంటోందన్నారు. ప్రతీ నెలా క్రమం తప్పకుండా పింఛన్లు లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి పంపిణీ చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం పింఛన్లు పెంచలేకపోయిందని ఆరోపించారు. ఇచ్చిన హామీ నెరవేర్చే ప్రభుత్వం కూటమి ప్రభుత్వమన్నారు. రానున్న కాలంలో మరిన్ని సంక్షేమ పథకాలను ప్రభుత్వం అందిస్తుందని చెప్పారు. పలాస నియోజకవర్గం శాసనసభ్యురాలు గౌతు శిరీషా ఆదేశాల మేరకే ఫించన్లు అందజేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో అయ్యప్ప జన్మదిన వేడుకలు

**సోంపేట, ఏప్రిల్ 1(వార్త):** సోంపేటలోని శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో స్వామి వారి జన్మదిన వేడుకలు భక్తిశ్రద్ధలతో బుధవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్త పొందూరు తిరుపతిరావు ఆధ్వర్యంలో సోంపేట కు చెందిన ఇందురాజు గురుస్వామి నేతృత్వంలో పూజా కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. స్వామివారిని విశేషంగా అలంకరించారు. ఈ సందర్భంగా విగ్నేశ్వర పూజతో మొదలై స్వామి వారి సహస్రనామావళితో అనేకమంది భక్తుల మధ్య కనుల పండువుగా పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారికి విశేష అభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి భక్తి గీతాలతో నిర్వహించిన భజన కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

### రామయ్యపట్నంలో...

మండలంలోని తీరగ్రామమైన రామయ్య పట్నంలో నిట్ట గోపాల్ గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకలు బుధవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. గణేష్ పూజ, సహస్ర శతనామవళి అభిషేకాలు ఘనంగా జరిగాయి. భజన కార్యక్రమం అందరిని ఆకట్టుకుంది.





# కటిక చీకటిలో సాల్ట్ కాలనీ

### - ఇబ్బందులు పడుతున్న కాలనీవాసులు

**సంతబొమ్మాళి, ఏప్రిల్ 1(వార్త):** మండలంలో నౌపడ పంచాయతీ సాల్ట్ కాలనీ లో గత కొన్ని రోజులు నుండి వీధి దీపాలు వెలగక రాత్రి వేళల్లో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి వేళలలో వీధిలో విష సర్పాలు సంచరిస్తుండడంతో ప్రజలు ఇళ్లలోంచి బయట రావడానికి భయపడుతున్నారు. పంచాయతీ అధికారులకు వీధి దీపాలు ఏర్పాటు చేయమని ఎన్నిసార్లు విన్నవించుకున్నా పట్టించుకున్న పాపాన పోలేదని కాలనీ వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.









Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546